



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్



## సమస్యల వలయంలో

# 'డబుల్' లబ్ధిదారులు



డబుల్ ఇండ్ల సముదాయం

- కనీస సౌకర్యాలు కరువు
- ఇండ్ల మధ్యనే దట్టమైన పొదలు
- ఇబ్బందుల కొలిమిలో 90 కుటుంబాలు
- ప్రభుత్వానికి నిరుపేదలంటే ఇంత నిర్లక్ష్యమా?



ఇళ్ల మధ్య మొలిచిన పిచ్చి మొక్కలు

**మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 12) :** మండలంలోని నోముల గ్రామ రెవెన్యూ పరిధిలో గల లింగంపల్లి గేట్ వద్ద గత బీఆర్ఎస్ ప్రభుత్వం 96 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించింది. నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాలయాపన చేయడంతో రెండు సంవత్సరాలుగా వృధాగా, శిథిలావస్థకు చేరడంతో లబ్ధిదారులు గత జూన్ నెలలో డబుల్ ఇండ్లను ఆక్రమించుకొని గృహ ప్రవేశం చేశారు. నెలలు గడుస్తున్నా నేటికి అక్కడ కనీస సౌకర్యాలు త్రాగునీరు, విద్యుత్ దీపాలు,

మిగతా 2లో

# దళారీ వ్యవస్థకు స్వస్తి పలకాలి

- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులు ఉపయోగించుకోవాలి...
- నంది వనపర్తి, చింతపట్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...
- ముఖ్య అతిథులుగా డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి.



**యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 12):** యాచారం మండల కేంద్రంలోని చింతపట్ల, నంది వనపర్తి గ్రామాల్లో ఐ కే పి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు

మిగతా 2లో

## నాగారం అక్రమ నిర్మాణాలపై

# హైకోర్టు సీరియస్

- మునిసిపాలిటీకి స్పష్టమైన ఆదేశం
- అనుమతి లేని నిర్మాణాలు వెంటనే ? ఆపాలని డైరెక్షన్
- డిసెంబర్ 2న తదుపరి విచారణ

**కీసర, మేజర్ న్యూస్ (నవంబర్, 12):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో జరుగుతున్న అక్రమ భవన నిర్మాణాలపై హైకోర్టు తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేసింది. పిటిషనర్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపిన హైకోర్టు, సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేస్తూ, అనుమతి లేని నిర్మాణాలు వెంటనే నిలిపివేయాలని మునిసిపాలిటీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు న్యాయమూర్తి



బి. విజయసేన్ రెడ్డి అధ్యక్షతన విచారణకు వచ్చిన రిట్ పిటిషన్ నంబర్ 34046/2025లో నాగారం గ్రామానికి చెందిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి పిటిషనర్‌గా వ్యవహరించారు. ఆయన పిటిషన్‌లో పేర్కొన్న ప్రకారం,... "సత్యనారాయణ కాలనీలో సర్వే నంబర్ 133లోని ప్లాట్లు 5, 6, 7, 8, 9ల్లో అనుమతి లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకోవడం

మిగతా 2లో

## చేవెళ్ల బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు

# కోటి నష్ట పరిహారం ఇవ్వాలి



- మీడియాతో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చిట్ చాట్
- చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వడానికి పోరాటం....
- అసలు టిప్పర్ కంకర ఎవరి ఫామ్ హౌస్ తీసుకువెళ్తుంది...?
- "ఈనెల 15న తాండూరులో పర్యటిస్తా.. బాధితులను పరామర్శిస్తా..
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

2

# సమస్యల వలయంలో 'డబుల్' ఇండ్ల లబ్ధిదారులు!

**మొదటిపేజీ తరువాయి...**

డ్రైనేజీ వ్యవస్థ, ఇండ్ల మధ్యన చెట్ల పొదలు ఉండటంతో నిత్యం విష సర్పాలు వస్తున్నాయని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా నిర్మించిన ఇండ్లను పలు ధఫాలుగా విచారణలు జరిపి మరో మారు ఆర్భాటం నిర్వహించి పేదలకు పంపిణీ చేయకుండానే విస్మరించింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం నిరుపేదలు ఈ డబుల్ బెడ్ రూం ఇండ్లలో నివసిస్తున్నారన్న కక్షతోనే కనీస సౌకర్యాలను కల్పించడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఇబ్బందుల కొలిమిలో 90 కుటుంబాలు....**

లింగంపల్లి గేట్ వద్ద ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లలో 90 కుటుంబాలు నివసిస్తున్నారు. కనీస సౌకర్యాలు కల్పించడంలో మాత్రం అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని నిర్వాసితులు ఆరోపిస్తున్నారు. కనీస అవసరాలైన మంచినీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే ఇండ్లలో 90 శాతం మంది నివాసముంటున్నప్పటికి అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో ఇండ్ల మధ్య తిరగాలంటే ప్రాణం అరచేతిలో పెట్టుకొని ఏ విష సర్పాలు కాటేస్తాయోనని భయపడుతున్నారు. కాలనీలో పూర్తిగా చిమ్మ చీకట్లు కమ్ముకుంటున్నాయి. మంచినీళ్లు లేక దగ్గర ఉండే వ్యవసాయ పొలాల వద్ద ఉండే బోరు బావుల వద్ద చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ వెళ్లి మంచినీళ్లు తెచ్చుకుంటున్నారు. ఇండ్ల మధ్యన మురికి ఏరులై పారుతుంది. అధికారులు తక్షణమే స్పందించి తమ కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

### సమస్యలను పరిష్కరించాలి



డబుల్ ఇండ్లలో కనీస సౌకర్యాలు లేకపో వడంతో తాము తీవ్ర ఇబ్బ ందులు గురవ ుతున్నాము. సమ స్యలను పరిష్క రించాలని ఇది వరకే పలు దఫాలుగా అధికా రులకు కలిసి వినతిపత్రాలు కూడా అందించాము. కానీ నేటికి సమస్యలను పరిష్కరించలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలి.

**ఏర్పుల పూజ, లబ్ధిదారురాలు**

### విషసర్పాలు వస్తున్నాయి....



ఇండ్ల మధ్యలో దట్టమైన పొదలు ఉండటంతో ఇండ్లలోకి పాములు, తేళ్లు వస్తున్నాయి. దీంతో రాత్రి వేళలో తీవ్ర ఇబ్బం దులు గ ురవ ుత ా.. భయంతో బిక్కు బిక్కుమం టూ బతుకుతున్నాము. అధికారులు ఇప్పటికైనా కనీస సౌకర్యాలను కల్పించాలి.

**ఏర్పుల నాగమణి, లబ్ధిదారురాలు**

### కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం



నిరుపేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. కనీస సౌకర్యాలు లేకపోవడంతో లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యమాలు చేసి ఇండ్లను సొంతం చేసుకున్నాం. కానీ సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సమస్యలను పరిష్కరించకపోవడంతో నిరుపేదలు తీవ్ర బ్బందులు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది వరకే తహసీల్దార్, ఆర్డీవో , అధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించాము. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలి, లేని యెడల లబ్ధిదారులతో ఆందోళన చేపడతాము.

**సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య**

## చేవెళ్ల బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు కోటి నష్ట పరిహారం ఇవ్వాలి



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్( నవంబర్ 12):** తాండూరు మండల పరిధిలోని కోటబస్పల్లి గ్రామంలో స్మృతి వనంలో తండ్రి గొట్టిక మైపాల్ రెడ్డి 15వ వర్ధంతిని పురస్కరించుకొని నివాళులు అర్పించిన అనంతరం మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సొంత పొలంలో మీడియాతో చిట్‌చాట్ చేస్తూ చేవెళ్ల ప్రాంతంలో బస్సు ప్రమాదంలో మరణించిన ఒక్కొక్క మృతురాలు మృతులకు కోటి రూపాయల నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కొందరు వ్యక్తులు మాట్లాడుతూ చేవెళ్లకు రంగారెడ్డి జిల్లాకు ఏమి చేశారని అంటున్నారు గతంలో మంత్రిగా ఉన్నప్పుడు చేవెళ్ల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశానని తెలిపారు. ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించానని గుర్తు చేసుకోవాలని అన్నారు. స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, స్వర్గీయ మాజీ మంత్రివర్యులు వైయస్సార్ హయాంలో నేషనల్ హైవే హైదరాబాదు నుండి బీజాపూర్ వరకు మంజూరు చేయించానని అందులో నేను కూడా భాగస్వామినేనని గుర్తు చేశారు. గత అసెంబ్లీ సమావేశంలో రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైవే పనులను త్వరలో ప్రారంభించాలని ప్రశ్నించానని ఆమె తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన రోజున మాజీ మంత్రిగా ఉండి తాండూరుకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఏమి చేశారని తాండూరు కు చెందిన నా సోదరుడు ప్రశ్నించారని గుర్తు చేశారు. వారు ప్రశ్నించినందుకు నేను బాధపడ లేదని అన్నారు. నేను తాండూరు ఆడపడుచును... చేవెళ్ల కోడలు అని అన్నారు. ప్రమాదానికి కారణమైన కంకర టిప్పర్ ఎక్కడికిఎవరి ఫామ్ హౌస్ తీసుకువెళుతుందని... త్వరలో పూర్తి వివరాలు సాక్షాలతో బయట పెడతానని అన్నారు. త్వరలో తాండూరులో పర్యటి స్తానని ఆమె తెలిపారు. వైయస్సార్, కేటీఆర్ ఆనవాళ్లు లేకుండా వాళ్లు చేసిన అనేక సంక్షేమాలను రూపు రేఖలు లేకుండా చేసేందుకు కుట్ర పడుతున్నారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు మహిళలకు 2500 రూపాయలు ఇస్తానన్న మాట ఎక్కడుంది.... 4000 పెన్షన్ ఎక్కడ ఉంది.. 6 గ్యారంటీలలో ఎన్ని పథకాలు ప్రవేశపెట్టారు..... లోటు బడ్జెట్ ఉంది అని చెప్పుతూ అప్పులు చేసి ఎక్కడ చేస్తున్నారు అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేసిందని ఆమె పేర్కొన్నారు.

## దళారీ వ్యవస్థకు స్వస్తి పలకాలి

**మొదటిపేజీ తరువాయి...**

ఉపయోగించుకోవాలని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, దళారీ వ్యవస్థను రూపుమాపడం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తుందని, రైతు పండించిన పంట రైతే అమ్ముకునే విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, లబ్ధి చేకూరేలా ధాన్యం కు మద్దతు ధర నిర్ణయించినట్లు వివరించారు. ఏ గ్రేడు వడ్లకు క్వింటాలుకు రూ.2389/-, సాధారణ గ్రేడ్ కు రూ.2369/-, సన్న రకం ధాన్యానికి రైతులకు ప్రోత్సాహంగా ఉండేందుకు 500 రూపాయల బోనస్ గా అందించనున్నట్లు తెలిపారు. 17 శాతం లోపు తేమశాతం ఉండేటట్లుగా రైతులు చూసుకొని కొనుగోలు కేంద్రాలకు ధాన్యమును తీసుకురావాలని సూచించారు. రైతును రాజు చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, రుణమాఫీ మొదలుకొని రైతులకు కావాల్సిన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడంలో సఫలీకృతం అవుతుందని పేర్కొన్నారు. అనంతరం నంది వనపర్తి లో రెండవ విడతలో సాంక్షన్ అయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులతో కలిసి ప్రొసిడింగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాధా రాణి, వ్యవసాయ అధికారి రవినాథ్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మస్కు నరసింహ,గులాం అక్బర్,ఏపీఎం రవీందర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, యాచారం మండలం కాంగ్రెస్ నాయకులు, బిఎన్నార్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు చింతపట్ల మాజీ సర్పంచ్ లిక్కి పాండు రంగా రెడ్డి, సీనియర్ నాయకులు లిక్కి శ్రీనివాస్ రెడ్డి, ఇబ్రహీం, సుధాకర్ రెడ్డి, నంది వనపర్తి కాంగ్రెస్ అధ్యక్షుడు నెర్ర శ్రీశైలం, నాయకులు జోగి రెడ్డి, గోరటి వెంకటేశం, ముచ్చర్ల యాదగిరి, పంది సుధాకర్, టి ప్రవీణ్ కుమార్, బండి అలెగ్జాండర్, నూకం మహేందర్, వెంకట రమణ, ఆనంద్, ఐకేపీ సీసీలు గణేష్,జయలక్ష్మి, స్వరూప, లలిత, వి ఓ ఏ లు రమేష్,లావణ్య, జ్యోతి, ఉమా, మహిళలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం అక్రమ నిర్మాణాలపై హైకోర్టు సీరియస్

**మొదటిపేజీ తరువాయి...**

లేదు. ఇది చట్టవిరుద్ధం," అని వాదించారు.

**వాదనలు విన్న హైకోర్టు – నోటీసులు జారీ:**

పిటిషనర్ తరఫున న్యాయవాది సరసాని రాహుల్ రెడ్డి వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌లో తెలంగాణ ప్రభుత్వం, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ప్రధాన కార్యదర్శి, డీటీసీపీ డైరెక్టర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ కమిషనర్, నాగారం మునిసిపాలిటీ కమిషనర్‌లను అధికార ప్రతివాదులుగా, అలాగే లక్ష్మారెడ్డి (కుషాయిగూడ), పవన్ రెడ్డి (బొడుప్పల్), జీవన్ రెడ్డి (కుషాయిగూడ)లను వ్యక్తిగత ప్రతివాదులుగా పేర్కొన్నారు. వాదనలు విన్న హైకోర్టు, ఈ ముగ్గురు వ్యక్తులు (ప్రతివాదులు 6 నుంచి 8) తమపై ఉన్న ఆరోపణలపై డిసెంబర్ 2, 2025లోగా సమాధానం ఇవ్వాలని (షో కాస్ ) ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది.

**మునిసిపాలిటీ సమాధానం – "నిర్మాణం నిలిపివేశాం":**

నాగారం మునిసిపాలిటీ తరఫున స్టాండింగ్ కౌన్సిల్ పుట్ట కృష్ణా రెడ్డి హైకోర్టుకు సమర్పించిన లిఖిత పత్రాలలో, పిటిషనర్ ఫిర్యాదు అందుకున్న వెంటనే అధికారులు సైట్ పరిశీలించారని తెలిపారు. సర్వే నంబర్ 133లో యజమానులు బేస్‌మెంట్ స్థాయి నిర్మాణం కొనసాగిస్తున్నారని గుర్తించి, తక్షణమే పనులను నిలిపివేశామని, యజమానులకు "బిల్డింగ్ పర్మిట్ పొందాలని సూచించామని" వివరించారు. తదనంతరం యజమానులు ఆన్‌లైన్ ద్వారా ప్లాట్ నం.9 (దక్షిణ భాగం, ప్రవీణ్ నగర్ బి, నాగారం)కు బిల్డింగ్ అనుమతి కోసం 2025 నవంబర్ 7న దరఖాస్తు చేసుకున్నారని, హెచ్‌ఎండీఏ ఆమోదం అనంతరం నవంబర్ 8న అధికారిక పర్మిట్ మంజూరైనట్లు పేర్కొన్నారు.

**హైకోర్టు ఆదేశం – "అనుమతి లేకుండా ఉంటే వెంటనే ఆపాలి":**

న్యాయమూర్తి బి. విజయసేన్ రెడ్డి ఉత్తర్వులో పేర్కొన్నారు "ప్రతివాది నం.5 (నాగారం మునిసిపాలిటీ) తక్షణమే ప్రతివాదులు 6 నుండి 8వరకు అనుమతి లేకుండా లేదా ఆమోదిత ప్లాన్‌కు విరుద్ధంగా ఎలాంటి నిర్మాణం చేపట్టినట్లయితే, ఆ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలి."

**తదుపరి విచారణ డిసెంబర్ 2న:**

హైకోర్టు ఈ కేసు తదుపరి విచారణను డిసెంబర్ 2, 2025కు వాయిదా వేసింది. ఆ రోజున ప్రతివాదులు 6,7,8 తమ సమాధానాలను సమర్పించాల్సి ఉంటుంది.

# మైసమ్మగూడ సెయింట్ పీటర్స్ విద్యార్థికి 50 లక్షల ప్యాకేజ్

- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో ప్రతిభా ప్రతాపం
- మరో విద్యార్థికి 26 లక్షల ఆఫర్

మేడ్చల్, మేజర్ న్యూస్, నవంబర్, 12:
గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడలో ఉన్న సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల మరోసారి తన ప్రతిభను నిరూపించింది. ఈ కళాశాల ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం నాలుగవ సంవత్సరం విద్యార్థులు కె. రామకృష్ణ, కె. రఘు సాయి తమ సాంకేతిక నైపుణ్యంతో, మార్కెట్ అవగాహనతో రూపొందించి న వినూత్న స్టార్ట్-అప్ మోడల్ దేశవ్యాప్తంగా ప్రాధాన్యం సంతరించుకుంది.వారి ప్రతిభను గుర్తించిన ప్రముఖ ఐటీ మరియు లోజిస్టిక్స్ కంపెనీలు, ఈ ఇద్దరికి ఆకర్షణీయమైన ప్యాకేజీలతో ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. ఇందులో కె. రామకృష్ణకు రూ. 50 లక్షల వార్షిక జీతం, కె. రఘు సాయికి రూ. 26 లక్షల ప్యాకేజ్ లభించడం విశేషం.విద్యార్థుల విజయానికి కళాశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం, అధ్యాపక వర్గం అందించిన మార్గదర్శకత్వం, మెంటరింగ్, ఇంక్యూబేషన్ సౌకర్యాలు కీలక పాత్ర



పోషించాయి. "మా విద్యార్థుల ఈ విజయం కళాశాల సాంకేతిక ప్రతిభకు నిదర్శనం. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ కంపెనీలు కూడా మా క్యాంపస్‌ను సందర్శించనున్నాయి" అని ప్రిన్సిపాల్ డా. రామస్వామి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి టి.వి. రెడ్డి, డైరెక్టర్లు సరోజా రెడ్డి, అనురాగ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. రామస్వామి రెడ్డి, టీపీవో వి. ప్రణతి, విభాగాధిపతి డా. శృతి, డీన్ ఆర్&డీ డా. అమ్‌జాన్ షేక్, డీన్ అకడెమిక్స్ డా. కె. అమరేశ్, సమన్వయకర్త డా. పి. లక్ష్మీ దేవి విద్యార్థులను అభినందించారు.

## రేస్ వాక్ పోటీలకు ఎంపికైన మైనార్టీ స్కూల్ విద్యార్థులు



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్,12):**
మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ మైనార్టీ స్కూల్ (జగన్ గూడ)కు చెందిన బైపిసి రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎండి మస్తాన్, ఇటీవల రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 19 రేస్ వాక్ 5000 మీటర్ల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ తెలిపారు. ఈనెల 26 నుంచి హర్యానా లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. అండర్ 17 రేస్ వాక్ 5000 మీటర్ల విభాగంలో జశ్వంత్ ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థి. ఈనెల 15వ తేదీన జింఖానా మైదానంలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు ఆయన అన్నారు. ఎంపికైన విద్యార్థులను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కాంతమ్మ, హజ్ కమిటీ మెంబర్ మోజుబుద్దీన్, కళాశాల కోఆర్డినేటర్ పిఎల్ నర్సారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ సురేందర్, పీఈటి వెంకటేష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పిహెచ్సీ మల్కాజిగిరిలో విద్యార్థులకు

# ఉచిత దంత, ఈఎన్టీ వైద్య పరీక్షలు

- పాడైన దంతాలతో 26 మంది విద్యార్థులకు చికిత్స
- ప్రశంసలు అందుకున్న డా. వినోద్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్, 12):**
మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సీ)లో బుధవారం నాడు జెడ్పీహెచ్ ఎస్ హై స్కూల్, నేరెడ్మెట్ విద్యార్థుల కోసం ప్రత్యేక దంత మరియు ఈఎన్టీ వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. మొత్తం 35 మంది



విద్యార్థులను స్క్రీనింగ్ చేయగా, అందులో 26 మందికి పాడైన దంతాలు (డికేడ్ టూత్) ఉన్నట్లు గుర్తించారు. వీరికి ఫిల్లింగ్స్, ఎక్స్ట్రాక్షన్‌లు వంటి చికిత్సలను అడ్వాన్స్‌డ్ డెంటల్ కేర్ యూనిట్, పిహెచ్సీ మల్కాజిగిరి దంత వైద్య నిపుణులు డా. వినోద్ పర్యవేక్షణలో నిర్వహించారు.అదేవిధంగా, ఎంహెచ్‌టీ-1 నుండి వచ్చిన 4 మంది ఆర్‌బిఎస్‌కే విద్యార్థులు రిఫరల్ ఆధారంగా పిహెచ్సీ మల్కాజిగిరిలో దంత చికిత్స పొందారు. ఒక పిహెచ్సీ పరిధిలోనే ఇలాంటి అధునాతన దంత సేవలు అందించడం ఎంతో ప్రశంసనీయమని స్థానిక ప్రజా ప్రతినిధులు పేర్కొని, డా. వినోద్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. వినోద్, ఆర్‌బిఎస్‌కే వైద్యులు, పిహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.



## వృద్ధుల శ్రేయస్సు కోసం

# చైతన్య వారోత్సవం ప్రారంభం

- కలెక్టర్ మను చౌదరి చేతులమీదుగా పోస్టర్ ఆవిష్కరణ
- నేటి నుండి ఈ నెల 19 వరకు జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 12):** జిల్లాలో వృద్ధుల అవగాహన, చైతన్యం మరియు శ్రేయస్సు పెంపుదల కోసం వారం రోజులపాటు నిర్వహించనున్న "వృద్ధుల చైతన్య వారోత్సవం" పోస్టర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని దివ్యాంగుల, వికలాంగుల మరియు ట్రాన్స్‌జెండర్ సాధికారత శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా సంక్షేమ అధికారి శారద, అలాగే సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ,.. నవంబర్ 13 (నేటి) నుండి 19 వరకు జిల్లావ్యాప్తంగా వృద్ధుల కోసం అవగాహన, చైతన్య మరియు ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వృద్ధులు ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని తమ అనుభవాలను పంచుకోవాలని ఆయన సూచించారు.

## మున్సిపల్ అనుమతి లేకుండానే

# భారీ షెడ్డు నిర్మాణం !

- కండ్లకోయలో అధికార నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం



**మేడ్చల్,మేజర్ న్యూస్, (నవంబర్, 12) :**
గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయ గ్రామంలో అక్రమ షెడ్డు నిర్మాణాలు బహిరంగంగా కొనసాగుతున్నాయి. మున్సిపాలిటీ నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే ఒక యజమాని భారీ షెడ్డు నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు తెలిపారు. పగటి పూటే కూలీలతో వేగంగా పనులు సాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యవేక్షణలో విఫలమవడంతో మున్సిపాలిటీ ఆదాయానికి నష్టం వాటిల్లుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ షెడ్డు నిర్మాణాల వెనుక కొంతమంది అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాంతో స్థానిక అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. క్రింది స్థాయి అధికారులు ఈ అక్రమాలకు వత్తాసు పలకడం వల్ల రోజురోజుకు ఇలాంటి నిర్మాణాలు పెరిగిపోతున్నాయని వారు తెలిపారు. దీనిపై గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ స్వయంగా పర్యవేక్షించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## విద్యాసంస్థలను ప్రతిపాదిత

# ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలి



**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 12):** కొడంగల్‌కు మంజూరైన మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ గురుకులాలు ప్రతిపాదిత ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయాలని కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ కో కన్వీనర్ జీ.సురేశ్‌కుమార్, ఎస్‌ఎం.గౌసన్, మాసాని వెంకటయ్య తదితరులు అన్నారు. విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలింపును నిరసిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో నిరసనలు చేపడుతున్నా.. ప్రభుత్వం స్పందించకపోవడం సరైంది కాదన్నారు. బుధవారం కొడంగల్ మండలంలోని బుల్కాపూర్, ఐనన్‌పల్లి, ప్యాలమద్ది గ్రామాల్లో కొడంగల్ అభివృద్ధిక తరలిరండి వాల్ పోస్టర్‌లను ఆయా గ్రామాల ప్రజలతో కలిసి విడుదల చేశారు. ప్రభుత్వం విద్యా సంస్థల తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేసేంత వరకు జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఖాజా, ఫేరోజ్‌ఖాన్, లక్ష్మారెడ్డి, భీములు, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## రావల్‌కోల్‌లో ప్రభుత్వ బోర్లు వ్యక్తుల స్వాధీనం

### రెండు నెలలు గడిచినా పరిష్కారం లేని నీటి సమస్యపై గ్రామస్థుల ఆవేదన



**మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 12):**
ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని రావల్‌కోల్ గ్రామంలో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన బోర్లు, బోరింగులను కొంతమంది వ్యక్తులు స్వాధీనం చేసుకొని తమ వ్యక్తిగత అవసరాల కోసం వాడుకుంటున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ వ్యయంతో పలు బోర్లు, బోరింగులు వేయించబడినట్లు వారు తెలిపారు. అయితే ప్రస్తుతం ఆ బోర్లు కొంతమంది చేతుల్లోకి వెళ్లి, కాంపౌండ్ వాల్‌లు నిర్మించి వ్యక్తిగత వినియోగానికి మార్చుకున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ విషయం పై గ్రామస్థులు రెండు నెలల క్రితమే ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్‌కు పిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు సమస్యకు పరిష్కారం కాలేదని తెలిపారు.ప్రజా ప్రయోజనాల కోసం ఏర్పాటుచేసిన ఆ బోర్లు, బోరింగులను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని, ఈ అంశంపై మున్సిపల్ ప్రత్యేక అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

## పదోన్నతి పొందిన సీనియర్ అసిస్టెంట్‌కు సన్మానం



**కొడంగల్, మేజర్ న్యూస్(నవంబరు 12):**
కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణారెడ్డి సూపరిండెంట్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉషశ్రీ, ఎంపీవో జైపాల్‌రెడ్డి, టీఎన్‌జీవోస్ నియోజకవర్గ అధ్యక్షుడు కొండన్న, పంచాయతీ కార్యదర్శులు ఆయనను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నార్సింగిలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 12) నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి గ్రామంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ యాదిలాల్ గురుస్వామి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్, సీనియర్ నాయకులు జల్లి వెంకటేష్ ముదిరాజ్ స్వామి, కె.వినోద్, మాజీ ఎంపీటీసీ సాయి ముదిరాజ్, రాజు వస్తాద్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై ప్రశ్నించడం తప్పా..?

▶▶ తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి ▶▶ జాగృతి హోర్డింగ్‌లు తొలగింపుపై ఆగ్రహం



కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 20): ప్రజా స్వామ్యంలో ప్రజా సమస్యలపై అధికారులను ప్రశ్నించడం తప్పా అని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ.. నల్గొండ జిల్లాలో తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలుతో మాట్లా డుతూ...నల్గొండ లో కవిత హోర్గింగ్‌లు,ఫ్లెక్సీలు మున్సిపల్ అధికారులు రాత్రికి రాత్రే తొలగించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది కేవలం పోస్టర్లు తొలగించడం కాదు, ప్రజల అభిప్రాయాలను అణిచివేయాలనే రాజకీయ దుర్మార్గం అని కప్పాటి మండి పడ్డారు.'జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో కలిగిస్తుంటే హోర్గింగ్‌లు ఏర్పాటు చేయడంలో తప్పేంటని అడిగారు. ఈ దుశ్చర్య వెనుక మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హస్తం ఉందని ఆరోపించారు. ఒక వైపు ప్రభుత్వ నిధులతో అధికార పార్టీ నేతల హోర్డింగ్‌లు, పోస్టర్లు ఎక్కడ పడితే అక్కడ పెట్టడం, ప్రజా సమస్యలపై సంబంధించిన పోస్టర్లు భరించలేకపోవడం ఇదేనా ప్రజాస్వామ్య స్వేచ్ఛ అని కప్పాటి ప్రశ్నించారు. ప్రజా స్వామ్యంలో ప్రతిపక్ష స్వరాన్ని అనగదొక్కడం అధికార దుర్వినియోగం కాదా అని అడిగారు. ప్రజల నిజమైన ఆలోచనలు వినడం నేర్చుకోవాలని నిజమైన ప్రజాస్వామ్యం అని పాండురంగారెడ్డి అన్నారు.

# క్రీడలు విద్యార్థులకు మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తాయి

## నారాయణ స్కూల్‌లో ఘనంగా ప్రారంభమైన క్రీడా పోటీలు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 12):క్రీడలు విద్యార్థులకు మానసిక ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని అందిస్తాయని ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య గౌడ్ అన్నారు.నారాయణ వనస్థలిపురం జోన్ లో నిర్వహిస్తున్న (నారాయణ ప్రీమియర్ లీగ్) క్రీడా పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ జోన్ ఏసిపి కృష్ణయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడ పోటీలు విద్యార్థులకు మానసిక ఉత్సాహంతో పాటు, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నారాయణ మేనేజ్మెంట్ కి అభినందనలు తెలిపారు. అనంతరం నారాయణ స్కూల్ జి ఎం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ. విద్యార్థులు పోటీలలో గెలవడం కంటే, పాల్గొనడం చాలా ముఖ్యమని తెలిపారు. ఏజీఎం రవీంద్రబాబు మాట్లాడుతూ. క్రీడలను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల మేద శక్తి పెరుగుతుందని అన్నారు. తమ జోన్ లో ఉన్న ఫలక్ నుమా ప్రిన్సిపల్ నౌషిన్ ఫాతిమా, మీర్పేట్ ప్రిన్సిపల్ బాబ్జి, జల్ పల్లి ప్రిన్సిపల్ రవికుమార్, కొత్తపేట్ ప్రిన్సిపల్ మాధవి, వనస్థలిపురం ప్రిన్సిపల్



భువనేశ్వరి, నాగరాణి, హయత్ నగర్ ప్రిన్సిపల్ లావణ్య, మానసలతోపాటు ఆ బ్రాంచ్ అకాడమిక్ డీన్స్, వైస్ ప్రిన్సిపల్స్, ఏవో, పీఈటీలను అలాగే ఆర్పి సురేష్, ఆర్ అండ్ డి హెడ్స్, కోఆర్డినేటర్స్ కు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు విద్యార్థులు చేసిన మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులుగా బుడ్డీరపు శ్రీనివాస్



కందుకూరు, మేజర్ న్యూస్(నవంబర్ 12): కందుకూరు మండల సిఐటియు మండల కన్వీనర్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుగా బుడ్డీరపు శ్రీనివాస్ ఎన్నిక య్యారు. కాటే దన్‌లో జరిగిన జిల్లా నాలుగవ మహాసభల సమా వేశంలో ఎన్ను కున్నట్లు బుధ వారం పత్రిక ప్రకటనలో శ్రీనివాస్ తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేకత విధానాలపై నిరంతరం పోరాటం చేస్తానని పేర్కొన్నారు. పనిచేసే ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన కార్మికులు బతులు మారలేదని,వారికి సరియైన న్యాయం జరగడం లేదని తెలిపారు. ఇప్పటి ధరలకు అనుగుణంగా ప్రతి కార్మికుడికి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సిఐటీయు సంఘం ప్రతిక్షణం కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామన్నారు. జిల్లా కమిటీ ఎన్నుకోవడంతో మరింత బాధ్యత పెరిగిందని, ఎటువంటి సమస్య వచ్చిన కార్మికుల తరపున పోరాటం చేస్తానని శ్రీనివాస్ తెలిపారు.

## అయ్యప్ప స్వామి కరుణిస్తే చాలు యెంత కష్టమైన భరిస్తాము అని అంటున్న ఉప్పర్ పల్లి అయ్యప్ప స్వాములు



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 12)అయ్యప్ప స్వామి కరుణిస్తే చాలు యెంత కష్టమైన భరిస్తాము అని అంటున్న ఉప్పరపల్లి కృష్ణ గురుస్వామి, కిట్టు గురుస్వామి, కిషన్ గురుస్వామి లు. గత నెల 24వ తేదీన శబరిమలైకు పాదయాత్రగా బయలుదేరిన హరిహరపుత్ర అయ్యప్ప సేవ సంఘం స్వాములు 19 రోజులు తమ పాదయాత్ర నిర్విమానంగా అయ్యప్ప స్వామి అనుగ్రహంతో కొనసాగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పరపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం పూర్తి అయిన సందర్భంగా. తమ స్వాములందరం కలిసి శబరిమలైకు పాదయాత్ర చేయాలని మొక్కుకున్నామన్నారు. ఆ ముక్కు చెల్లించుకోవడానికి తమ బృందం స్వాములందరము శబరిమలైకు పాదయాత్రగా బయలుదేరుతున్నామని వెల్లడించారు. 19 రోజులు పాద యాత్ర దిగ్విజయంగా పూర్తయిందని ఆనందం వ్యక్తం చేశారు. అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉంటే చాలు తాము ఎంత కష్టానైనా ఆనందంగా భరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హరిహర పుత్ర అయ్యప్ప సేవ సంఘం స్వాములు పాల్గొన్నారు.

## కేశంపేటలో అయ్యప్పలకు నిత్యాన్నదానం ప్రారంభం



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 12): కేశంపేట మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో మండల అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములకు బుధవారం నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటి రోజు గ్రామానికి చెందిన తలసాని మోహన్‌రెడ్డి–రమాదేవిల దంపతులు అన్నదానం చేశారు. మండలంలోని ఆయ్యప్పస్వాములతో పాటు బయటి నుంచి మండల కేంద్రానికి వచ్చే అయ్యప్పలకు రోజు అన్నదానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 20 వరకు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు జహంగీర్‌జీ, తిరుమలయ్యగౌడ్, రమణారెడ్డి, రమేష్, శ్రీకాంత్‌రెడ్డి, స్వాములు శివ, యుగంధర్, మనోహర్‌గౌడ్, గోపాల్‌యాదవ్, పవన్‌కుమార్‌రెడ్డి, పాండు, మాజీ ఎంపిపి విశ్వనాథం, మాజీ సర్పంచ్‌లు శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి యాదయ్యచారి, గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, మఠం చంద్రశేఖర్ , వై.శ్రీకాంత్‌రెడ్డి, పాండుగౌడ్, అమరేష్‌యాదవ్, దామోదర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### దిశ కమిటి సభ్యులు అంబోజి శ్రీనివాస్



మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవం బరు 12): దేశ ప్రధాని నరేంద్ర మోడి ప్రవేశ పేట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రంగారెడ్డి జిల్లా దిశ కమిటి సభ్యులు అం బోజి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధ వారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పీఎం శ్రీ పథకం ద్వారా 41 పాఠశాలలకు ఎన్ని నిధుల వివరాలు తెలియజేయాలని జిల్లా అడిషనల్ డిఆర్డిఏ సుభా షిణి, ఏడి డిఇవో పూర్ణ చంద్రరావులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాలో పీఎం శ్రీ( ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా) కింద 41 పాఠశాలలను ఎంపిక చేశారు.ఈ పథకం ద్వారా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. , పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన విద్య అందించాలని, మౌళిక సదుపాయాల కొరకు కృషి చేస్తున్న మోడికి కృత జ్ఞతలు తెలిపారు.



# తండ్రి గొట్టిగ మహిపాల్ రెడ్డికి నివాళులు

## అర్పించిన మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి...

● సమాధి వద్ద పూలువేసి తండ్రిని స్మరించుకున్న సిటీ కేబుల్ ఎండి నర్సింహారెడ్డి(బాబు) ● నివాళులు అర్పించిన ఉపాధ్యాయ బృందం...

**తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్ 12):** తాండూరు మండల పరిధిలోని కోట బాస్ పల్లి గ్రామ సమీపంలోని స్మృతివనంలో తాండూరు మాజీ ఎంపీపీ స్వర్గీయ గొట్టిగ మహిపాల్ రెడ్డి 15వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,ఆమె సోదరుడు, ఇంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తాండూరు సిటీకేబుల్ ఎండీ నర్సింహారెడ్డి(బాబు) గ్రామంలోని స్మృతివనంలో తల్లిదండ్రుల సమాధి వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మె ల్యే పట్లోళ్ల సబితాత రెడ్డి, సోదరి సద్గుణ రెడ్డిలు హాజరై తండ్రి మహిపాల్ రెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పించారు. అనంతరం తల్లి వెంకటమ్మ సమాధి వద్ద కూడా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మహిపాల్ రెడ్డి చేసిన సేవా కార్యక్ర మాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిక రామ్ రెడ్డి,



పీఆర్టీయూ నాయకులు నాగప్ప, కిష్టప్ప, నాయకులు గోట్టుగ రాజశేఖర్ రెడ్డి, రవి, శశిధర్, వివి రెడ్డి, కరణం చందు,అవుసుల నరేందర్, గోనూర్ వెంకట్ రామ్ రెడ్డి, కరణ్ కోట్, జగదీష్ మహేందర్, బోయిని జగ్గు, విగ్నేష్, గుర్రంపల్లి మధు, వాడే బాలరాజ్, బ్రాన్, మాల రాములు, సాయప్ప, సురేష్,సిహెచ్ అశోక్, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మల్లికార్జున స్వామి వారి సన్నిధిలో మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ విఠల్ నాయక్

కుటుంబసమేతంగా స్వామి వారిని దర్శించుకున్న నాయక్ ఫ్యామిలీ



తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 12):తాండూరు వ్యవసాయమార్కెట్ కమిటీ మాజీ చెర్మన్ విఠల్ నాయక్ తమ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం నాడు శ్రీశైలం లో కొలువు దిరిన శ్రీ భ్రమరాంబమల్లికార్జున స్వామి వారి సన్నిధికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. తన సతీమణి ఐన కొకట్ గ్రామంలోని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలైన శ్రీమతి కిష్టమ్మ తో పాటు మిగితా కుటుంబ సభ్యులతో కలిసి దర్శనం చేసుకొన్నారు. విఠల్ నాయక్ ఫ్యామిలీ శ్రీ మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భ్రమరాంబ అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ... కార్తీక మాసంలో మల్లన్న స్వామి నీ దర్శించుకోవడం మహా భాగ్యం అని పేర్కొన్నారు. స్వామి వారి ఆశీస్సులు అందరి పై ఉండాలి అని పేర్కొన్నారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సరి కూడా అమ్మవారిని దర్శించుకోవడం తో ఎంతో ఆనందంగా ఉంది అని పేర్కొన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం లో వారికుటుంబ సభ్యులు కేతావత్ రుక్మి బాయి, రాజు, కుమారి మీనాక్షి బాయి, తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్‌కు గురైన విద్యార్థి

● తీవ్ర గాయాలైన విద్యార్థి వంశీ ● ఇషా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి ● ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె లేకపోవడంతోనే ప్రమాదం..!



వికారాబాద్,మేజర్ న్యూస్ (నవంబర్ 12):వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గంగారం ప్రాథమిక పాఠశాల బయట ఎలాంటి రక్షణ కంచ లేకుండా 33 కె.వి ట్రాన్స్ ఫారం పాఠశాల ప్రహరీ గోడకు అనుకొని ఉండటంతో బుధవారం ఆ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న వంశీ మధ్యాహ్న సమయంలో భోజనం చేయడానికి పాఠశాల బయటకు వస్తున్న నేపథ్యంలో పాఠశాల ప్రహరీ గోడకు ఆనుకుని ఉన్న 33 కెవి ట్రాన్స్ ఫారం అనుకోకుండా ట్రాన్స్ఫారం వైర్లు తగిలి చేతులు కాళ్లు కాలాడమే కాకుండా తలకు గాయాలయ్యాయి. ముక్కు నుండి రక్తం కారుతున్న నేపథ్యంలో వెంటనే స్పందించిన పాఠశాల సిబ్బంది స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స కోసం డాక్టర్లు ఎవరూ లేకపోగా చిన్నపిల్లలకు సంబంధించిన సదుపాయాలు ఆస్పత్రిలో లేకపోవడంతో మండల అధికారితో మాట్లాడి పాఠశాల సిబ్బంది స్థానిక ప్రైవేట్ ఆసుపత్రి ఈశాకు తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థి పరిస్థితి విషమంగానే ఉంది.సమాచారం తెలుసుకున్న వికారాబాద్ ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ ఇషా హాస్పిటల్ కి చేరుకొని విద్యార్థిని ప్రమర్శించారు. విద్యార్థికి మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు.



# కంకల్ గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంప్...

● మా శారద హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోండి.. ● డాక్టర్ రాజశేఖర్ రెడ్డి

**పూడూర్, మేజర్ న్యూస్, (నవంబర్ 12):** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని మా శారద హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని కంకల్ గ్రామంలో బిజెపి నాయకులు రవీందర్ మనన మేరకు ఉచిత హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేయడం చేయడం జరిగింది.హెల్త్ క్యాంప్‌లో బిపి,షుగర్, మోకాళ్ళనొప్పులు,కడుపు నొప్పి,తల,గొంతు,గైనిక్ సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..పేద ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలని గ్రామీణ ప్రాంతాల్లో క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు 101 క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించామన్నారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ..కంకల్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్యం అందించినందుకు మా శారద హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యజ్ఞా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఉజ్వల్,డాక్టర్లు యాదయ్య, తేజస్విని వైద్య సిబ్బంది గ్రామ పెద్దలు రామచంద్రయ్య,వీరేశం,శ్రీశైలం,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

లిలిఅనంతరం మండల పరిధిలోని రేగడి మామిడిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ నిర్మల మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంజిరెడ్డి ఆధ్వర్యంలో పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ వారు ఉచిత హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉచిత హెల్త్ క్యాంపులో 280 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. 44 మందిని మెరుగైన వైద్యం కొరకు రంగారెడ్డి జిల్లా చేవెళ్లలోని పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.






# రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం...

మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 12)**
రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని మార్కెట్ కమిటీ చైర్మన్ బి. ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న మక్కా కొనుగోలు కేంద్రంలో రైతులకు సరిపడా గోనె సంచులు అందుబాటులో లేకపోవడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు అందుబాటులోకి గోనెసంచులు వచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతు అభ్యున్నతి లక్షంగా ప్రభుత్వం కృషి చేస్తుందని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంది : శేఖర్ రెడ్డి

యాచారం, మేజర్ న్యూస్ ( నవంబర్ 12) : మండల కేంద్రంలో బుధవారం రోజు నంది వనపర్తి, చింతపట్ల గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు నంది వనపర్తిలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందిచడం లో భాగంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ అయ్యాయని, సాంకేతిక లోపాలు, ఇతరాత్ర కారణాలతో సాంక్షన్ కానీ ఇండ్లు కూడా రెండో విడతలో భాగంగా మంజూరు అయ్యాయని, పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని పేర్కొన్నారు.



# పత్తిరైతులను ఇబ్బందులకు గురిచేయడం కేంద్రానికి తగదు

**▶▶ ఎకరాకు 12 క్వింటాళ్ళ పత్తి నుండి 7 క్వింటాళ్ళకు కుదించడంతో పత్తిరైతులు ఆందోళన చెందుతున్నారు ▶▶ స్మార్ట్ ఫోన్‌లు లేని రైతులు కపాస్ యాప్‌లో పత్తి విక్రయానికి పడరాని పాట్లు పడుతున్నారు ▶▶ కేంద్ర ప్రభుత్వం, సిసిఐ ద్వారా క్వింటాళ్‌కు 12 క్వింటాళ్ళ పత్తికి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలి : సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ కల్లు తిరుపతిరెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 12): లక్షల రూపాయల పెట్టుబడులతో పత్తి పంట సాగుచేసిన రైతులు అనేక కష్టనష్టాలకోర్చి తీరా పంట చేతికొచ్చాక కపాస్ యాప్ ద్వారా పత్తి విక్రయానికి తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నదని మాడ్గుల మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ కల్లు తిరుపతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎకరాకు 12క్వింటాళ్ళ పత్తిని విక్రయించుకునేందుకు రైతులకు అవకాశం ఉండగా కపాస్ యాప్ ద్వారా కేంద్ర ప్రభుత్వం కేవలం ఎకరాకు 7 క్వింటాళ్ళ పత్తిని మాత్రమే విక్రయించుకునేలా మార్పులు చేయడంతో రైతు కుటుంబాలకు దిక్కుతోచడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈమేరకు బుధవారం కల్లు తిరుపతిరెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మాడ్గుల మండలంలో రైతులు అత్యధికంగా పత్తిపంటను సాగుచేయగా ఈ యేడాది వానాకాలం పంటలసాగు ఆరంభంలో వర్షాలు సకాలంలో కురువక తాము సాగుచేసిన పంటలను అనేక ఇబ్బందుల మధ్య రక్షించుకున్నారని, ఆ తరువాత ఎరువులు, పురుగుమందులు, కలుపుతీతతో పాటు పత్తిని తీసేందుకు లక్షల రూపాయలు వెచ్చించిన పత్తి రైతుల ఇబ్బందులను కేంద్రం విస్మరించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఒక రైతు తాము సాగుచేసిన పొలం నుండి తీసిన 20 క్వింటాళ్ళ పత్తిని ఎకరాకు 7 క్వింటాళ్ళ చొప్పున విక్రయించుకోవడానికి పత్తి కొనుగోలు కేంద్రం వద్ద పలుమార్లు తూకం వేయాల్సి వస్తున్నదని తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సిసిఐ ద్వారా గతంలో మాదిరిగా ఎకరాకు 12 క్వింటాళ్ళ చొప్పున పత్తి విక్రయాలు జరుపుకునేలా అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలవాలి

**అంజన్నకు ప్రత్యేక పూజలు చేయించిన నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్**



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 12) జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలు పొం దాలని. సికిం ద్రాబాద్ తాడ్బన్ హను మాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయిం చిన. నార్సింగ్ మార్కె టింగ్ చైర్మన్ వేణు గౌడ్, డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్‌లు. తదితరులు పాల్గొన్నారు.

# భారత నిఘా వ్యవస్థలు ఏంచేస్తున్నాయి?

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాచమల్ల సురేష్**

శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 12) : డిల్లీ ఎర్ర కోట పెలుడుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచమల్ల సురేష్ తనదైన శైలిలో స్పందించారు. భారత దేశంలో మొన్న జరిగిన ఆపరేషన్ సంధూర్ జరిగిన నాటి నుంచి నేటి వరకు భారత నిఘా వ్యవస్థలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉంది అందుకు నేడు డిల్లీలో అతిపెద్ద పేలుడు ఉగ్రవాదుల పిరికిపంద చర్య అన్నారు. ఈసారి పాకిస్తాన్ ఉగ్రం సంస్థల్లో వనుకు పుట్టె వరకు దెబ్బ కట్టాలని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో భారత దేశంలో ప్రజలు ఎకధాటిగా ప్రభుత్వానికి మద్ధతుగా నిలుస్తారని రాచమల్ల సురేష్ అన్నారు. ఇంటలిజెన్స్ సంస్థలు ఇప్పుడు ఎంచేస్తున్నాయి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ పేలుడుకు కారకులను చట్టరీత్యా కఠిన ఉరిశిక్ష అమలు చేయాలని భారత ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# పాత పద్ధతిలోనే పత్తి కొనుగోలు చేయండి

**▶▶ మోడీ గారు, కపాష్ కిషాన్ యపు ను రద్దు చేయండి ▶▶ పాత పద్ధతిలో ఎకరానికి 12 కింటాళ్ళ పత్తిని కొనుగోలు చేయండి ▶▶ స్లాట్ బుకింగ్ పద్ధతిని రద్దు చేయాల నీ రైతుల మొర ▶▶ గుల్టం పల్లి గ్రామ రైతుల అవేదన**




జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు:12): ప్రస్తుత పత్తి కొనుగోలు చేస్తున్న సి సి ఐ కొనుగోలు ను పాత పద్ధతిలోనే కొనుగోలు చేయండి అని గుల్టం పల్లి గ్రామ రైతు కముగారి శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాత పద్ధతిలోనే ఎకరానికి 12 కింటాళ్ల పత్తిని కొనుగోలు చేసేవారు కాని ఈ సంవత్సరంలో ఎకరానికి 7. కింటాల్ల పత్తిని కొనుగోలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మా గుల్టం పల్లి గ్రామములో పత్తి దిగుబడి ఎకరానికి 13 కింటాళ్ళా నుంచి 15 కింటాళ్లా దిగుబడి వచ్చిందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండలం లోని రైతులందరూ ఎంతొ ఇబ్బంది పడుతున్నారని అని ఆయన ప్రస్తుతం సి సి ఐ అధికారులు స్లాట్ బుకింగ్ పద్ధతిని అనుసరి స్తున్నారని, ఆ స్లాట్ బుకింగ్ పద్ధతిని రద్దు చేసి రైతులకు గిట్టు బాటు ధర వచ్చేట్టు చేయాలని ఆయన కోరారు.



ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వము స్పందించి పాత పద్ధతిలోనే ఎకరానికి 12 కింటాల్లా పత్తిని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేదా మద్యదళారుల చేతుల్లో రైతులు చిక్కుకొంటారని ఆయన అవేదన వ్యక్తం చేశారు.

# 24న జరిగే సీపీఐ బహిరంగ సభ విజయవంతం చేయాలి




శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 12) : భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాజేంద్రనగర్ నియోజకవర్గ సమావేశం రాజేంద్రనగర్ సిపిఐ ఏఆర్ దేవరాజ్ భవన్ కార్యాలయంలో ఎంఏ రియాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి రాజేందర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కామ్రేడ్ పుస్తకాల నర్సింగ్ రావు మరియు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ పానగంటి పర్వతాలు హాజరై మాట్లాడారు. డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు హాజరుకానున్న 40 దేశాల ప్రతినిధులు పాల్గొంటారని ఈ సభ విజయవంతానికి మండలంలోని కార్యకర్తలు అధిక సంఖ్యలో ఖమ్మం బయలుదేరి విజయవంతం చేయవలసిన బాధ్యత మనందరి పైన ఉందని ఇప్పటినుండే కార్యాచరణ ముందుకు సాగాలని గ్రామ శాఖలు మండల శాఖలు సమావేశాలు సెమినార్లు నిర్వహించి భహిరంగ సభ విజయవంతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గం లో ప్రజాసంఘాల బలోపేతానికి ఎప్పటికప్పుడు కృషి చేయాలని సూచించారు రానున్న స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని జిల్లాలో ఎక్కడైతే మనం పోటీ చేయ తలుచుకున్నాము అక్కడ కార్యకర్తలు అందుబాటులో ఉండి ఇప్పటి నుండే అన్ని విధాల అభ్యర్థులు గెలిచే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు కన్యగారి నర్సింహారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి గండిపేట్ మండల కార్యదర్శి మల్లేష్ శంషాబాద్ మండల కార్యదర్శి నరగిరి బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య జిల్లా సమితి సభ్యులు సామి బిఓసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మన్నె ప్రభు సిపిఐ సీనియర్ నాయకులు శంకరయ్య బాబురావు రాజేంద్రనగర్ మండల కార్యాలయం కార్యదర్శి జి సత్యం కాజామియా పాండు, రాజు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ సీనియర్‌నేత ఆర్థిక సహాయం




మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 12): మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చెట్లగుట్టతాండకు చెందిన నేనావత్ డాక్యానాయక్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ మంగళవారం రాత్రి మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేనావత్ బాలునాయక్ బుధవారం డాక్యానాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు చందునాయక్, తాండవాసులతో కలిసి మృతుడి కుటుంబీకులను ఓదార్చి వ్యక్తిగతంగా 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. డాక్యానాయక్‌కు నివాళులర్పించినవారిలో తాండవాసులు, నాయకులు ఉన్నారు.

# ఎదిర గ్రామములో పాలమూరు ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్‌ల అందజేత

**- చౌదరి గూడెం మండల బి జే పి పార్టీ అధ్యక్షుడు రాజు - పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు:12): మండల పరిధిలోని ఎదిర గ్రామములోని ప్రభుత్వ పాఠశాల లో చదువుకుంటున్న విద్యార్థులకు షాద్ నగర్ పాలమూరు ట్రస్ట్ ఆధినేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి పలుమార్లు చౌదరి గూడెం మండల బి జే పి పార్టీ అధ్యక్షుడు రాజు విన్నవించగా విష్ణువర్ధన్ రెడ్డి స్పందించి వెంటనే విద్యార్థులకు సరిపోను నోట్ బుక్ లను బుధవారము నాడు మండల పార్టీ అధ్యక్షుడు రాజు, మురళి చేతుల మీదుగా అందచేయడం జరిగిందని రాజు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరడం జరిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయు లు గ్రామస్థులు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

# పాఠశాలకు స్మార్ట్ టీవీని అందజేసిన ఆర్ఐ రవి



పాఠశాలకు స్మార్ట్ టీవీ అందజేస్తున్న ఆర్ఐరవి నాయక్.

**దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 12)ః** మండల్ ప్రజా పరిషత్ పెద్దతండా పాఠశాలలో తాండవాసి రవి ఆర్ఐ పాఠశాలకి స్మార్ట్ టీవీ విరాళంగా అందజేశారు. వారిని దోమమండల విద్యాధికారి వెంకట్ ఘనంగా శాలువాతో సన్మానించి వారిని అభినందించారు.తండాలోఉన్న ప్రతిఉద్యోగి తాము చదువుకున్న పాఠశాలకు తమవంతుసహాయం చేయాలన్నారు. ఆర్ఐ రవి మాట్లాడుతూ సన్మానగ్రహీత రవి మాట్లాడుతూ నేను ఈపాఠశాలలోనే చదువుకుని రెవెన్యూ శాఖలో ఉద్యోగిని అయ్యానని అందుకే కృతజ్ఞత భావం తో స్మార్ట్ టీవీ అందించాను అని తెలిపారు. ఈ పాఠశాలలో చదివి విద్యార్థులు వివిధ ప్రభుత్వశాఖలో ఉద్యోగాలు చేస్తున్నారని, వారందరి సహకారం తో విద్యార్థులకు ఇతర సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యి అన్నీ అంశాలు నేర్చుకోవాలని,క్రమశిక్షణతో ఉండాలని,సోషల్ మీడియాకు బానిసలు కారాదని యువతకు సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇంట్లో చదివే వాతావరణం కల్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బుజ్జిబాయి, మాజీసర్పంచ్ రూప్లా నాయక్,కాంప్లెక్స్ సీఆర్ పీ రెడ్యానాయక్ ,భీమ్లానాయక్, శంకర్, హర్య,మల్లేష్ ,నరేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి వెంకట్.

# అన్నోజిగూడలో జగదంబ మాత, సంత్ సేవలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణంలో విశేష సహకారం

**దాతలు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలకు ఆలయ కమిటీ ధన్యవాదాలు**

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 12) :** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ గ్రామంలో శ్రీ జగదంబ మాత, శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ ఆలయం వైభవంగా రూపుదిద్దుకుంది. ఈ ఆలయ నిర్మాణానికి ప్రారంభ దశ నుంచీ ప్రాణ ప్రతిష్ఠ రోజు వరకు దృఢ సంకల్పంతో పనిచేసిన కమిటీ సభ్యులు, దాతలు, గ్రామ ప్రజల సహకారం విశేషమని ఆలయ కమిటీ పేర్కొంది. డబ్బు రూపంలో గానీ, వస్తు రూపంలో గానీ సేవలందించిన విశ్వ గోర్ గోర్ బంజారా ట్రస్ట్ బోర్డు పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, భక్తులందరికీ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భక్తి, అంకితభావం, సమైక్యత కలగలిపి నిర్మించబడిన ఈ ఆలయం భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మిక స్ఫూర్తిని అందిస్తుంది అని ఆలయ కమిటీ చైర్మన్ గుగులోత్ గోవింద్ నాయక్, వైస్ చైర్మన్ విజయ్ సింగ్, ఆలయ ప్రెసిడెంట్ ఆంగోత్ సంతోష్ నాయక్, ప్రధాన కార్యదర్శి నానవత్ రాకేష్ నాయక్, ఉపాధ్యక్షుడు విస్లావత్ రాము నాయక్, కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ సంయుక్త ప్రకటనలో గ్రామ ప్రజల ఆశీర్వాదాలతో, దాతల సహకారంతో నిర్మితమైన ఈ దేవాలయం అన్నోజిగూడకు ఆధ్యాత్మిక కీర్తి తెచ్చిపెడుతుంది అని పేర్కొన్నారు.





# మీ ఆరోగ్యం మీ ఆరోగ్యం-మీ చేతుల్లోనే...

## ఆశ్రయ-ఆకృతి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు..



**పూడూర్,మేజర్ న్యూస్, (నవంబర్ 12):** విద్యార్థులకు చదువు అలవడాలంటే వినికిడి,చూపు ఎంతో ముఖ్యమని ఆశ్రయ-ఆకృతి సంస్థ కో-ఆర్డినేటర్ నరేందర్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని ప్రాథమిక,ఉన్నత పాఠశాల కడుమూరు గ్రామంలో క్వాల్కమ్ కళబందంనటరాజ్ కల్చరర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తలు ఆటపాటల రూపంలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

విద్యార్థులు ముఖ్యంగా చెవి,ముక్కు గొంతు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పిన్నిసులు, పెన్నులు, గుండుసూది చాక్పీస్ వంటి వాటిని చెవిలో ముక్కులో పెట్టుకోరాదని సూచించారు.డిజె సౌండ్లకు దూరంగా ఉండాలని అన్నారు. సమస్యలు ఉన్న విద్యార్థులకు సంస్థ వారు వారం రోజుల పాటు పరీక్షలు చేసి ఉచిత చికిత్స చేయనున్నట్లు తెలిపారు. వైద్య ఖర్చులు ఎంతైనా సంస్థనే భరిస్తుందని భరోసా కల్పించారు. విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని తెలిపారు.ముందు జాగ్రత్తలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతైనా అవసరం ఉందని సూచించారు. అనంతరం ప్రధానో పాధ్యాయులు రాజు, మధు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఆశ్రయ-ఆకృతి సంస్థ చేస్తున్న సేవలు వెలకట్టలేవని వ్యాఖ్యానించారు. సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్,సువానయ, కళాబృందం లింగస్వామి, శంకర్ బాబు, అశోక్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

## నాట్య భజనలతో భక్తి పర్వంగా సాగిన వేడుక



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 12):** మండల కేంద్రంలోని మూడు చింతలపల్లి గ్రామం అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగింది. బుధవారం గ్రామానికి చెందిన చెక్కల నర్సింలు స్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింలు కత్తి స్వామి మహా పడిపూజను ఎన్.వి.డి. గురుస్వామి మరియు సత్యం గురుస్వామిల ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.బంగారు ఆభరణాలతో లంకరించుకున్న స్వాములు నాట్యమాడుతూ స్వామివారి వద్దకు చేరగా, ఆ దృశ్యం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. భజన మండలి ఆధ్వర్యంలో ఆలపించిన భక్తిగీతాలు వాతావరణాన్ని ఆధ్యాత్మికంగా మలిచాయి. మూడు చింతలపల్లి సహా పలు మండలాలు, గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలధారణ స్వాములు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలో పాల్గొన్నారు. అయ్యప్ప మాలధారణ స్వాములతో పాటు స్థానిక భక్తులు కూడా విరివిగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.

# లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం

## చేసుకోవాలి : దోమ ఎస్సై వసంత్ జాదవ్



**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 12)ః** ఈనెల 15న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దోమ ఎస్సై వసంత్ జాదవ్ బుధవారం నాడుపత్రిక ముఖంగా తెలియజేశారు. అదేవిధంగా ఘర్షణలు ఇంతవరకు పరిష్కారం కానీ కేసులను రాజీ చేసుకోవడానికి ఇది ఒక మంచి అవకాశం అని సూచించారు. ప్రజలు ప్రతికారాలకు పోకుండా మీ యొక్క సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకో వాలని ఎస్సై వసంత్ యాదవ్ తెలియజేశారు.

# నేడు కుల్కచర్ల మండలంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పర్యటన



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 12)** నేడు కుల్కచర్ల మండలంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మండల కేంద్రంలోని 80మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని ముజాహిద్ పూర్ లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమానికి మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

# అనుమానస్పదంగా ఓ వృద్ధుడు మృతి

## అదృశ్యమైన వ్యక్తి అస్తపంజరం అభ్యం?



**మర్పల్లి మేజర్‌న్యూస్ (నవంబర్12):** అను మానస్పదంగా ఓ వృద్ధుడు మృతి చెందినట్లు గ్రామస్తులు కొందరు తెలిపారు.నెల క్రితం అదృశ్యమైనా ఓ వ్యక్తి అస్తపంజరం లభ్యమైనట్లు కొందరు గ్రామస్తులు తెలిపారు.మర్పల్లి మండలంలోని బూచన్‌పల్లి గ్రామానికి చెందిన చాపల లక్ష్మయ్య (82) అనేవృద్ధుడు గత నెల 21న ఇంటి నుండి వెళ్ళి ఎంతకు తిరిగి రాలేదనీ తీర బుధ్వారము ఓ పొలంలో అస్తిపంజరం లభ్యం కావడంతో అదృశ్యమైనా వృద్ధుడి అస్తిపంజరం అనే అనుమానం వ్యక్తం చేస్తూన్నారు.ఆ అస్తిపంజరంను పోలీసులు స్వాదీనం చేసుకుని ఆసుపత్తికి పరిక్షనిమిత్తం తెలిచ్చికేసునమోదు చేసుకుని మర్పల్లి యస్.ఐ రహూఫ్ ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

# ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి

▶▶ రిటైర్డ్ అయిన ఉద్యోగుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి ▶▶ స్కావెంజర్స్ అమౌంటును విడుదల చేయాలి

▶▶ టీ.ఎస్.యు.టి.ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీ.ఎస్. యు.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రాములు



**దోమ, మేజర్న్యూస్ (నవంబర్ 12)ః** తెలంగాణ రాష్ట్రంలో గత మూడు నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు వెంటనే గ్రాటివిటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని టీ.ఎస్. యు.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు గత మూడు నుంచి నాలుగు సంవత్సరాల వరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేక అనేక ఇబ్బందులకుగురవుతున్నారన్నారు. కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కొందరు ఆవేదనతో మరణిస్తున్నారని, కొందరు ఇండ్ల నుండి పారిపోయే పరిస్థితి ఏర్పడిందని, అదేవిధంగా సర్వీస్లో ఉన్న ఉపాధ్యాయులకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవులు గాని, డిఏ బకాయిలు గాని జిపిఎఫ్ బకాయిలు గాని తదితర వాటన్నింటినీ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్స్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒకరి కోసం అందరం అందరికోసం ఒకరం అనే నినాదంతో ఏర్పాటు చేసిన ఎఫ్టబ్ల్యుఎఫ్లో సభ్యులుగా చేరాలని కోరారు. ఈ సందర్భంగా దోమ మండలంలో గల వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమ మండలంలో యు. టి.ఎఫ్.కు మంచి ఆదరణ లభించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వసురం, ప్రధాన కార్యదర్శి కే. జంగయ్య, జిల్లా నాయకులు రమేష్, మేఘ్యు, పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజేఎఫ్ ధ్యేయం

▶▶ వర్కింగ్ జర్నలిస్టులకు అండగా ఫెడరేషన్ ▶▶ హక్కుల సాధనకు ఉద్యమంలా పోరాడుదాం ▶▶ టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేరిబాయి గణేష్, యం. సైదులు ▶▶ జిల్లా పూర్తిస్థాయి కమిటీ ప్రకటన









శంకర్పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 12): జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజేఎఫ్ ధ్యేయం అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేరిబాయి గణేష్, మైల సైదులు అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని శంకర్పల్లి మండల కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలో తీసుకున్న తీర్మానాలను జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ప్రధాన ఎజెండా అంశాలుగా చేర్చుకొని సుదీర్ఘంగా వాటిపై చర్చించారు. మహాసభ తీర్మానాలపై జర్నలిస్టులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వర్కింగ్ జర్నలిస్టుగా పని చేస్తున్న వారికి దక్కాల్సిన అక్రిడేషన్ కార్డులు పక్కదారి పట్టకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. జర్నలిస్టులకు ఎలాంటి ఆపద ఉన్న సరైన సమయంలో స్పందించి యూనియన్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల పిల్లలకు రాయితీతో కూడిన విద్య అందించేందుకు మరింతగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ముఖ్యంగా ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సమస్యలను పరిష్కరించే దిశగా భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 43 మందితో జిల్లా పూర్తి స్థాయి కమిటీని జిల్లా కార్యదర్శి మైల సైదులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం కోశాధికారి శ్రీనివాస్ చారి, చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు సిహెచ్ రాజు, ప్రధాన కార్యదర్శి జై చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాజశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు ఉన్నారు.



# అర్హులందరికీ ఇళ్లు, నిర్మాణ పనులకు బిల్లులు సకాలంలో అందుతున్నాయి

### - ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు

యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 12 ): నంది వనపర్తి లో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరి అయ్యాయని, మొదటి విడతలో మంజూరి అవ్వని వారందరికీ రెండో విడతలో మంజూరి అయ్యాయని ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నెర్ర శ్రీశైలం తెలిపారు. బుధవారం రోజు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి వచ్చిన అధికారులతో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ... అర్హులందరికీ ఇల్లు మంజూరి దిశగా కమిటీ ఆధ్వర్యంలో పనిచేస్తున్నామని, గ్రామంలో చాలామందిని గుర్తించి ఇల్లు మంజూరి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ దశలో ఉన్న ప్రతి ఇల్లుకు బిల్లులు సాంక్షన్ అవుతున్నాయని, చాలామంది లబ్ధిదారులకు ఇప్పడికే బిల్లులు సాంక్షన్ అయ్యాయని, కొన్ని ప్రతిపక్ష పార్టీలు కావాలని పనిగట్టుకుని సకాలంలో బిల్లులు అందడం లేదని, సాంకేతిక లోపాల వల్ల నిర్మాణం ఆగిపోతే వేలెత్తి చూపి అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. బిల్లుల విషయంలో నేరుగా లబ్ధిదారులనే



అడిగి తెలుసుకోవచ్చునని సూచించారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం చేస్తున్న పనుల విషయం లో, నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదని అన్నారు.

# జిల్లా ఇంటర్ విద్యాధికారి ఆకస్మిక తనిఖీ



**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 12)ః** ప్రభుత్వ జూనియర్ కళాశాల దోమను జిల్లా ఇంటర్ విద్యాధికారి శంకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశం నిర్వహించి విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షలకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతిరోజూ కళాశాలలో చెప్పిన అంశాలను ప్రాక్టీస్ చెయ్యాలని తల్లిదండ్రుల, గురువుల పట్ల గౌరవంతో ఉంటూ వారి సలహాలు సూచనలు పాటిస్తూ విద్యార్థులు తమ లక్ష్యం సాధించాలని తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ రూప లక్ష్మి , అధ్యాపకులు రాధా, రాములు, లక్ష్మయ్య, సునీత, మధుసూదన్, శ్రీధర్ కుమార్, సువర్ణ, సానియా సుల్తానా, శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బంధ్య,నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
9
గురువారం
13 నవంబర్

# నగరంలో మూడు రోజుల ఎగ్జిబిషన్ ప్రారంభం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తపాలా స్టాంపులు, నాణేలు, పేపర్స్ కరెన్సీ వంటి పురాతన వస్తువుల మూడు రోజుల ప్రదర్శనకు భాగ్యనగరం సిద్ధమవుతుందని ది హైదరాబాద్ ఫిలా టెలిక్ అండ్ హాబీస్ సొసైటీ కార్యదర్శి సాగి శ్రీనివాస్ రాజు తెలిపారు. ఈనెల 14 నుండి 16వరకు రెడ్ హిల్స్ లోని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ (ఎఫ్టీసీసీఐ)లో 'హైపెక్స్- 2025' పేరిట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం హైదర్ గూడ లోని ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఎగ్జిబిషన్ లో వివిధ రాష్ట్రాలకు చెందిన 60 స్టాళ్ళు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ పోస్ట్ మాస్టర్ హైదరాబాద్ జీపీఓ వీణా కుమారి హాజరై ప్రదర్శన ను ప్రారంభిస్తారని వెల్లడించారు. పాఠశాలలు, ఇతర సంస్థలలో ప్రదర్శనలు, సదస్సులు, కార్యశాలలు నిర్వహించడం వారసత్వ సంపద గొప్పతనాన్ని తెలుపుతున్నట్లు వివరించారు . పాత నాణేలు, నోట్లు కొంటామని సోషల్ మీడియా వేదికగా కొంత మంది మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. వాటితో తమ సంస్థ కు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. ఉచిత ప్రవేశము ఉంటుందని, అందరూ వీక్షించి ఈ ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి







ఆమనగల్లు మేజర్ న్యూస్ (నవంబర్ 12) రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రభుత్వం చేయూతగా నిలుస్తుందని పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ పాలకవర్గంతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రతిరోజు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని రైతులెవరు ఆందోళన చెందవద్దని అన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకుసింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ధాన్యం తూకం వేసిన అనంతరం డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని తెలిపారు. రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని అమ్ముకోని ఆర్థికంగా ఎదగాలనికోరారు. పకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను రైతులు నమ్మవద్దని ఎమ్మెల్యే సూచించారు. వరి ధాన్యం క్వింటాలుకు మద్దతు ధర రూ, 2369, గా ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. సన్న రకం వరి దాన్యం క్వింటాలుకు రైతులకు ప్రోత్సాహకంగా రూ. 500 బోనస్ రైతుల ఖాతాలో బోనస్ జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు మద్దతు ధర కల్పనకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని సూచించారు. అనంతరం డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సింగల్ విండోల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి తక్షణం మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైతులను మోసగిస్తే ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని వెంకటేష్ గుప్తా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ సత్యం, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, బెల్లి వెంకటయ్య, చేగురు వెంకటయ్య, శ్రీ పాల్, సేవ్య నాయక్, ధోల్యా నాయక్, జంగమ్మ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వి శ్రీశైలం, సంపత్ కుమార్, కండె పాండురంగయ్య, అంజయ్య, జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్, గుర్రం కేశవులు, మానయ్య,కాలే మల్లయ్య, బాబా, విజయ్, చలి చీమల సతీష్, కిరణ్, అప్పం శ్రీను, రూపం వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి పి. శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ సింగల్ విండో సీఈఓ దేవేందర్, సిబ్బంది అల్లాజి, పద్మాకర్ రెడ్డి, సురేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 12 ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్లో కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ 76చెక్కులతోపాటు , మునిసిపాలిటీ పరిధిలోని 38 మంది, మండలంలోని పదిమంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు స్థానిక నాయకులు, అధికారులతో కలిసిపంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో పనిచేస్తున్న అధికారులు ప్రజలకు జవాబుదారీగా పని చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించే క్రమంలో క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులైనవారికి అందే విదంగా చూడాలని ఆయన సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్టీలతో సంబంధంలేదని ఏ పార్టీ వారైనా అర్హులుంటే ప్రభుత్వ పథకాలు అందజేయాలని పేర్కొన్నారు,మండల స్థాయిలో పనిచేసే అధికారులు మధ్యవర్తుల ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. నియోజకవర్గంలోని అందరూ అధికారులను అలా అనటం లేదని, కొంతమంది వ్యవహార శైలి నచ్చకనె తాను ఇలా మాట్లాడుతున్నానని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గృహ జ్యోతి కింద 200 యూనిట్ ఉచిత కరెంటు కోసం వెయ్యి కోట్లు ప్రతినెల డిస్కోంలకు చెల్లించనున్నట్లు ఆయన వివరించారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పక్క గృహాల నిర్మాణం కోసం ఐదు లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించడంతో ప్రతినెల ప్రభుత్వంపై 360 కోట్ల భారం పడుతుందనిఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు పేదలకు వరం లాంటిదని చెప్పారు, రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఉందని రాబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల నుండి రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఇబ్బందుల పాలయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన కొన్ని నెలల్లోని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి పేదవాడికి సన్న బియ్యం ఇవ్వాలనే ఉద్దేశంతో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని దీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులకు, మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధిస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వ ద్వారా మంజూరైన లబ్ధిదారుని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు మంగ్లీ రాములు,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, గుర్రం కేశవులు, మానయ్య, జగన్, అప్పం శ్రీను, ఖాదర్, శ్రీశైలం, రంగయ్య, దశరథం, విజయ్, శ్రీకాంత్, బాబా, ప్రసాద్,తహసిల్దార్ ఫహీమ్ ఖాద్రి, ఎంపీడీవో కుసుమ మాధురి మున్సిపల్ కమిషనర్ శంకర్, ఏఈ శాలిని మున్సిపల్ మేనేజర్ ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

# అనంత పద్మనాభ స్వామిని దర్శించుకున్న కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 12):వికారాబాద్ జిల్లా అనంతగిరి నందు ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామి వారిని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ దర్శించుకున్నారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్ లతో కలిసి ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు పూర్ణ కుంభంతో కలెక్టర్ కు స్వాగతం పలికారు.అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జ్ఞాపిక ను బహుకరించారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ ఓ మంగీ లాల్ , ఆర్ డి ఓ వాసు చంద్ర , డి పి ఆర్ ఓ చెన్నమ్మ,తహసిల్దార్ లక్ష్మీనారాయణ , ఆలయ ఇ ఓ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## యువత లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా పయనించాలి

ఎక్సైజ్ సీఐ బద్య నాథ్ చౌహాన్







ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 12) : యువత లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా పయనించాలని ఎక్సైజ్ సీఐ బద్య నాథ్ చౌహాన్, సంఘ సేవకుడు పాపిశెట్టి రాము అన్నారు. డ్రగ్స్ వద్దు భవిష్యత్ ముద్దు అనే నినాదంతో బుధవారం పట్టణంలోని కళ్యాణ మండపంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ సేవకుడు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి రాము, ఎక్సైజ్ సీఐ బద్య నాథ్ చౌహాన్ లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.డ్రగ్స్ బారిన పడి విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని సూచించారు. డ్రగ్స్ తీసుకునే వారి కదలికలపై ఎలాంటి అనుమానం ఉన్న వెంటనే పోలీసులకి ఫిర్యాదు చేయాలనీ కోరారు. అంతకుముందు పట్టణంలో హైదరాబాద్ ,శ్రీశైలం జాతీయ రహదారి గుండా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శాంతి రేఖ, టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్, తెలంగాణ యూనియన్ ఫిలిం డాన్సర్ ప్రభుశంకర్, రాజు డాన్స్ మాస్టర్, టి ఎస్ ఎస్ సోషల్ మీడియా ఇన్ఛార్జ్ మీసాల వర్షిత్ శివ, ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.